క్లుప్తంగా

వైభవంగా ఊరడమ్మ మాత జాతర



దామరగిద్ద: మండలంలోని మద్దెల్‌బీడ్‌లో వెలసిన ఊరడమ్మ మాత జాతర ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. జాతర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం మంగళ వాయిద్యాలతో గ్రామ పురవీధుల గుండా పల్లకిసేవా నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం గ్రామ సివారులోని పెదబావి నుంచి జల్దిబిందే ఉత్సవం, సాయంత్రం సామూహిక బోనాలు నిర్వహించారు. మహిళలు ప్రత్యేక వంటకాలతో తయారు చేసిన నైవేద్యాలను అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచి రెట్టపట్లు చేపట్టనున్నట్లు ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో జాతర ఉత్సవాల్లో పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌ను కలిసిన ఆర్‌ఎంపీ, పీఎంపీలు



దామరగిద్ద: ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యుల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సీఎం రేవంత్‌ను కలిసి తన సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. జీఓ 429 అమలుచేసి ఆర్‌ఎంపీ, పీఎంపీలకు శిక్షణను పున:ప్రారంభించనున్నట్లు సీఎం హామీఇచ్చారని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు నర్సింగ్‌రావు, వెంకట్రాములు, ఖాసిం పాల్గొన్నారు.

రెవెన్యూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే



ధన్వాడ: మండలంలోని రెవెన్యూ గ్రామాల్లో మంగళవారం పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ప్రతి నెల చివరి రోజున గ్రామాల్లో ప్రజలకు తమ యొక్క హక్కుల గురించి వివరించారు. సమాజంలో ఏలాంటి మూఢనమ్మకాలు లేకుండా కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరూ సమానమేమని అన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ వెంకట్రాములు, ఆర్‌ఐ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా గజ్జలమ్మ జాతర

నర్వ: మండలంలోని పెద్దకడ్మూర్‌లో గజ్జలమ్మ అవ్వ జాతర ఉత్సవాలు మంగళవారం సాయంత్రం వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు.. పెద్దకడ్మూర్ నుంచి అమ్మవారికి ఉద్దాలు, ప్రత్యేక రథం ఊరేగింపు నిర్వహించారు. కొత్తపల్లి, ఎల్లంపల్లి గ్రామాల నుంచి అమ్మవారికి మేళతాళాలతో, బోనాలతో ఊరేగింపుగా మహిళలు పెద్దఎత్తున తరలివచ్చారు. అనంతరం అమ్మవారికి బోనాలలో తీసుకొచ్చిన నైవేద్యాలను సమర్పించారు. ఈ ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో తినుబండారాల దుకాణాలు, ఆట వస్తువులు వెలియడంతో జాతరలో పెద్దెత్తున ప్రజలు పాల్గొన్నారు.

ఓబీసీ మండల అధ్యక్షుడికి సన్మానం



మరికల్: మండల బీజేపీ ఓబీసీ అధ్యక్షుడిగా ఎన్నికైన కంసాన్‌పల్లి రాజు సాగర్‌ను మంగళవారం మరికల్, ధన్వాడ మండల్లాల బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాజుసాగర్ మాట్లాడుతూ.. తనపై గౌరవం ఉంచి ఈ పదవీ ఇచ్చిన జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలుపుకున్నారు. జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

చిరుత దాడిలో లేగదూడ మృతి

మద్దూరు: కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డి పల్లి శివారులో చిరుత దాడిలో లేగదూడ మృతి చెందింది. వివరాలిలా.. గ్రామానికి చెందిన తెలుగు చిన్న మొగులప్ప తన వ్యవసాయ పొలంలోని కొట్టంలో సోమవారం రాత్రి పశువులను కట్టేసి ఇంటికి వచ్చాడు. మంగళవారం ఉదయం వెళ్లి చూడగా కొద్ది దూరంలో లేగదూడ మృతిచెందింది. తిమ్మారెడ్డిపల్లి, గోకుల్ నగర్, దుప్పట్‌గట్ గ్రామాల్లో చిరుత దాడిలో లేగదూడలు, మేకలు మృతిచెందుతున్నాయి. విషయాన్ని అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.


రాకేష్ 10/10


శివ 9.8


నవదీప్‌రెడ్డి 9.7


బబ్లు నాయక్ 10/10


కుర్మమ్మ 9.8


అపూర్వ 9.8


రాజేశ్వరి 9.8


అరవింద్ 9.7

ప్రభుత్వ పాఠశాలలే టాప్

నారాయణపేట రూరల్: పదోతరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణతలో ప్రభుత్వ పాఠశాలలు ముందు వరుసలో ఉండగా జీపీఏ సాధనలో మాత్రం ప్రైవేట్ స్కూల్స్ హవా కొనసాగింది. వీటిలో రెండు ప్రభుత్వ పాఠశాలలు, ఒక ఏయిడేడ్ స్కూల్ వందశాతం, మిగితావి 90శాతానికిపైగా ఉత్తీర్ణతతో ముందు వరుసలో ఉన్నాయి. ఇక ప్రైవేట్ పాఠశాలల్లో ఏకంగా 23మంది 10జీపీఏ సాధించారు.



నారాయణపేటలో మిఠాయిలు తినిపించుకుంటున్న విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలల విభాగంలో..

పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల తెలుగు మీడియంలో 73మందికి 70మంది పాస్ కాగా లక్ష్మి, పూజలు 9.5 జీపీఏతో టాపర్‌లుగా నిలిచారు. గ్రౌండ్ ఉన్నత పాఠశాలలో 138కి 131మంది పాస్ అయ్యారు. నవదీప్‌రెడ్డి 9.7జీపీఏతో టాపర్‌గా నిలిచారు. పీహెచ్‌ఈఎస్ తెలుగు మీడియంలో 40కి 35మంది, ఇంగ్లిష్ మీడియంలో 38కి 38మంది పాస్ అయ్యారు. 10జీపీఏతో టాపర్‌గా వైష్ణవి నిలిచింది. ఉర్దూ మీడియంలో 21కి 14మంది పాస్ అయ్యారు. 9.0తో నిర్మల, 80.తో ఎండీ ఇస్మాయిల్ టాపర్లుగా వచ్చారు.

– అదేవిధంగా మండలంలోని కోటకొండ జెడ్పీ స్కూల్ తెలుగు మీడియంలో 90కి 89మంది, ఆంగ్ల మాధ్యమంలో 65కు 65మంది పాస్ అయ్యారు. 9.8తో శివ, 9.7తో నందిని, నవ్యశ్రీలు టాపర్లుగా నిలిచారు. బొమ్మన్‌పాడు స్కూల్‌లో 43కి 43మంది పాస్ అయ్యి వందశాతం ఉత్తీర్ణత సాధించారు. అఖిల 9.3తో టాపర్‌గా నిలిచింది. కొల్లంపల్లి జెడ్పీలో 36లో 34 పాస్ కాగా చంద్రకళ 9.7 సాధించింది.

ఎయిడేడ్ విభాగంలో..

ఎయిడేడ్ వైదిక పాఠశాలలో 43కు 42మంది పాస్‌కాగా కేశవ్‌నాయక్ 9.2 జీపీఏ, ఎయిడేడ్ డీవీఎం స్కూల్‌లో 30కి 30మంది పాస్ అయి అంజలి 9.7జీపీఏతో టాపర్‌గా నిలిచింది.

బాలికలదే పైచేయి..

ఊట్కూరు: మండలంలో పదోతరగతి పరీక్ష ఫలితాల్లో కేజీబీవీ పాఠశాల బాలికలు ముగ్గురు 9.8 జీపీఏ సాధించారు. మండలంలో 524మంది విద్యార్థులకు గాను 516మంది ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీ పులిమామిడి పాఠశాలలో కుర్వమ్మ 9.8, అరుణ 9.8, అపూర్వ 9.8 గ్రేడ్ సాధించి మండల టాపర్‌లుగా నిలిచారు.

ధన్వాడ: పదోతరగతి పరీక్షఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 13మంది విద్యార్థులు 9.0 జీపీఏ సాధించారు. ఇందులో నందిని 9.8, కల్యాణి 9.8 హర్షిత 9.7జీపీఏ సాధించారు. కస్తూర్బాగాంధీ పాఠశాలకు చెందిన 43మంది విద్యార్థులకుగాను 42మంది ఉత్తీర్ణత సాధించారు. పి. త్రిష 9.8, తులసి 9.7 జీపీఏ సాధించారు. కొండాపూర్‌లోని గిరిజన గురుకులాలకు చెందిన విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బబ్లు నాయక్, కే.తరుణ్, కాత్రవత్ శ్రీనివాస్ 10/10 జీపీఏ సాధించారు. మోడల్ పాఠశాలకు చెందిన 89శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా ఇందులో శ్రీహరి 9.5జీపీతో పాఠశాల టాపర్‌గా నిలిచారు.

నర్వలో 96 శాతం ఉత్తీర్ణత

నర్వ: మండలంలోని 5 ఉన్నత పాఠశాలలు, ఒక కస్తూర్బా గురుకుల పాఠశాలల పదోతరగతి ఫలితాల్లో 96 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఇన్‌చార్జి ఎంఈఓ వెంకటయ్య తెలిపారు. ఈ ఫలితాల్లో మొత్తం ఆరు పాఠశాలలో 473మందికిగాను 465మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. పాథర్చేడ్‌లో టి. రాజేశ్వరి విద్యార్థిని 9.8 గ్రేడ్‌లు సాధించి మండలంలో టాపర్‌గా నిలిచారన్నారు. అలాగే జెడ్పీహెచ్‌ఎస్ నర్వ తెలుగు, ఇంగ్లిష్‌మీడియంలో ఆదిత్య 9.5, కల్పన 9.3, రేవతి 9.3, ప్రవళిక 9.3 గ్రేడ్‌లు సాధించారు. వీరిని ఉపాధ్యాయులను అభినందించారు.

మరికల్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్నడు లేని విధంగా ఈ సారి 93శాతంతో మంచి ఫలితాలు సాధించగా, రాకేష్ అనే విద్యార్థి 10/10 గ్రేడ్ సాధించాడు. ఇక్కడ 113మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 110 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అలాగే కస్తూర్బా గాంధీ, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో వందశాతం ఫలితాలు సాధించారు. బాలికల ఉన్నత పాఠశాలలో 87శాతం, కన్మనూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 99శాతం, పెద్దచింతకుంట ఉన్నత పాఠశాలలో 98శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే కొటకొండ మహాత్మ జ్యోతిరావుపూలే పాఠశాలలో ఐదు మంది విద్యార్థులు 10/10 సాధించగా వందశాతం ఉత్తీర్ణత సాధించారు. దీంతోపాటు స్థానిక భారతి ఉన్నత పాఠశాలలో 3, ప్రతిభ ఉన్నత పాఠశాలలో 2, గౌతమ్ మోడల్ ఉన్నత పాఠశాలలో ఒకరు, 10/10 గ్రేడ్ సాధించడంతో ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

కృష్ణా: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలకు చెందిన 56మందిపరీక్షలు రాయగా 56మంది ఉత్తీర్ణత సాధించారు. స్థానిక ఉన్నత పాఠశాలలో 95 శాతం, కున్సి ఉన్నత పాఠశాల 88.57 శాతం, గుడెబల్లూర్ ఉన్నత పాఠశాల 95శాతం, ముడమాల్ 73.68శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇందులో గుడెబల్లూర్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని రేణుక 9.8 జీపీఏ సాధించింది.

దామరగిద్ద: మండలంలోని గురుకుల పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు శివారెడ్డి, శ్రీకాంత్ 10/10 జీపీఏ సాధించారు. వీరిలో తెలుగు మాధ్యమంలో నవిత 9.8 జీపీఏ, ఆంగ్ల మాధ్యంలో ఇదే పాఠశాలకు చెందిన కీర్తన రెడ్డి 9.7 జీపీఏ సాధించింది. కేజీబీవీ పాఠశాలలో 46 మంది విద్యార్థులకుగాను వందశాతం ఉత్తీర్ణత సాధింగా శిరీష, జ్యోతి, గౌరమ్మ 9.7 జీపీఏ సాధించారు.అలాగే క్యాతన్‌పల్లి ఉన్నత పాఠశాలకు చెందిన కుమ్మరి నందిని 9.5 జీపీఏ సాధించింది.

మద్దూర్‌లో గురుకులాల హవా..

మద్దూరు: పదోతరగతి పరీక్ష ఫలితాల్లో గురుకుల పాఠశాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలకు డి. శిరిషా జీపీఏ 10/10 సాధించారు. ఈ పాఠశాలలో 78మంది పరీక్ష రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. అలాగే నిడ్జిత ఉన్నత పాఠశాలకు చెందిన శశికుమార్‌రెడ్డి జీపీఏ 9.7 సాధించగా మద్దూరు బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన శ్రీహరి 9.7 సాధించి ప్రభుత్వ పాఠశాలలో విభాగంతో టాపర్లుగా నిలిచారు. మండలంలోని 16 ఉన్నత పాఠశాలల నుంచి 782మంది పరీక్షలు రాయగా 672మంది ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని గీతాంజలీ ఉన్నత పాఠశాలకు చెందిన బర్ల నందు, అనిల్‌నాయక్, శివచరణ్, రాహుల్‌లు జీపీఏ 10/10 సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ తెలిపారు.

మక్తల్‌లో 91 శాతం ఉత్తీర్ణత


రోజా 10/10


ఓంకార్ 10/10


మౌనిక 10/10

మక్తల్: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు విజయఢంకా మోగించారు. మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 1197మంది పరీక్షలు రాయగా వారిలో 1097మంది ఉత్తీర్ణత సాధించారు. మండలంలో 91శాతం ఉత్తీర్ణత శాతం సాధించారు. స్థానిక పాఠశాలకు చెందిన 10/10 రోజా, అమూల్య గ్రేడ్ మార్కులు సాధించారు. అలాగే అక్షర, కల్యాణ్, మల్లిక 9.8జీపీఏ సాధించారు. మక్తల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 114మందికిగాను 101మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా మంతన్‌గోడ్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలో 43మందికిగాను 42మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే గురుకుల బాలికల పాఠశాలలో 65మందిగాను 65మంది ఉత్తీర్ణత సాధించారు. 10/10 ఓంకార్‌కు, 9.7జీపీఏ రాంతేజ, వేణు, కిరణ్‌కుమార్‌రెడ్డి, 9.8 మల్లికార్జున్ జీపీఏ సాధించారు. అలాగే గురుకుల బాలిక పాఠశాలకు చెందిన అనురాధ, నవ్య 10/10 జీపీఏ సాధించారు. అలాగే కర్నిలో 68మందికిగాను 57మంది ఉత్తీర్ణత సాధించారు. అక్షర పాఠశాలలో ప్రవీణ్‌కుమార్‌కు, అర్పిత, వైష్ణవి 9.8 జీపీఏ సాధించారు. జక్లేర్‌లో 45మందికిగాను 45శాతం ఉత్తీర్ణ త సాధించారు. అలాగే శాంతినికేతన్ పాఠశాలకు చెందిన విద్యార్థిని మౌనిక 10/10 జీపీఏ సాధించారు. ప్రతిభ కబర్చిన విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం వారిని అభినందించారు.

సీఈఐఆర్‌తో సెల్‌ఫోన్ అప్పగింత


బాధితుడికి ఫోన్‌ను అప్పగిస్తున్న సీఐ, ఎస్‌ఐలు

నర్వ: మొబైల్‌ఫోన్‌ను పోగొట్టుకున్న బాధితుడికి సీఈఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి అప్పగించినట్లు సీఐ రాజేందర్‌రెడ్డి, ఎస్‌ఐ కురుమయ్య తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐతో కలిసి బాధితుడికి మొబైల్‌ఫోన్‌ను అప్పగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొబైల్‌ఫోన్‌లో పోగొట్టుకున్న వారు వెంటనే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు అందించాలన్నారు. మొబైల్ ఫోన్ దొంగిలించబడ్డ, పోగొట్టుకున్న సీఈఐఆర్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అక్రమ మద్యం సీజ్

ఆత్మకూర్: అక్రమంగా నిల్వ చేసిన మద్యం సీజ్ చేసినట్లు ఎస్‌ఐ నరేందర్ తెలిపారు. మంగళవారం ఎన్నికల విధి నిర్వహణలో ఉన్న స్పెషల్ టీం సభ్యులు మండలంలోని మోట్లంపల్లికి చెందిన ఎద్దుల రాములు కిరాణషాపులో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని సమాచారంతో దాడులు నిర్వహించి రూ.4 వేల విలువ గల 24 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. రాములుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, అక్రమంగా మద్యం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఏఈ భానుచందర్‌రెడ్డి, టీంసభ్యులు రాములు, పాష, రమేష్ ఉన్నారు.

నర్సరీ పరిశీలన



మద్దూరు: వర్షకాలం నర్సరీలలోని మొక్కలు ఏపుగా పెంచాలని వన సేవకులకు, పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీఓ జయరాములు ఆదేశించారు. మంగళవారం మండలంలోని చింతల్‌దిన్నే, సాపన్‌చెరువు తాండా నర్సరీలను ఏపీఓ సిద్దేశ్వర్‌తో కలిసి పరిశీలించారు. వేసవి కాలంలో నీడతో పాటు రెండు పూటల నీటిని మొక్కలకు అందించాలని సూచించారు. మొక్కలు ఎండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ముమ్మరంగా ఎన్నికల ప్రచారం


అనుగొండలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకుడు కొండయ్య

నారాయణపేట: మండలంలోని సింగారంలో మంగళవారం బీజేపీ ఇంటింటి ప్రచారంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రతంగ్ పాండురెడ్డి పాల్గొని ఇంటింటికీ తిరిగి బీజేపీకి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామయ్యగౌడ్, బూత్ కన్వీనర్ బాల్‌రెడ్డి, నాగిరెడ్డి, క్రిష్ణపార్, ఉషప్ప, నగేష్, బోర్ల నర్సింహులు, సిద్దప్ప, తిమ్మారెడ్డి, రవికుమార్, నరేందర్ రెడ్డి, చంద్రకాంత్ పాల్గొన్నారు.

మక్తల్: మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే. అరుణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య అన్నారు. మంగళవారం మండలంలోని అంకేన్‌పల్లి, అనుగొండ తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. బీజేపీ గెలుపుకోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కోరారు. అనంతరం డీకే. అరుణ మన ప్రాంతవాసి ఇక్కడి ప్రజల సమస్యలపై పూర్తిగా అవగాహన ఉందన్నారు కమలం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. రాజశేఖర్‌రెడ్డి, మల్లికార్జున్, నాగప్ప, జిల్లా కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడ లక్ష్మణ్, శ్రీకాంత్, ఎంపీటీసీ పద్మ, రాములు, సురేష్, తిరుపతి, ఆంజనేయులుపాల్గొన్నారు.

మరికల్: ఎంపీ అభ్యర్థి డీకే. అరుణ గెలుపుకోసం మంగళవారం మండల బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కేంద్ర అభివృద్ధి పథకాలను వివరించారు. అలాగే రాకొండలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నుంచి వందమంది కార్యకర్తలు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో రామేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, వీరరాఘవరెడ్డి, వేణు, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

కోస్గి/మద్దూరు: పట్టణంలో మంగళవారం ఇటు కాంగ్రెస్, అటూ బీజేపీ నాయకులు హోరాహోరి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు 8, 9, 14 వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు. కాంగ్రెస్ దేశంలో అధికారంలోకి వస్తే 5 పథకాలు అమలుతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరుపథకాలను అమలు చేస్తామని వివరించారు. మరో వైపు కేంద్రంలో మోదీ ప్రభుత్వం చేసినా అభివృద్ధిని వివరిస్తూ 14 వార్డులో ప్రచారం నిర్వహించారు.


మరికల్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

ఫ్లాగ్ మార్చ్‌తో ప్రజలకు భరోసా



లంకాల్‌లో పోలింగ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న సీఐ, ఎస్‌ఐలు

నర్వ: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకునేలా భరోసా కల్పించేందుకే ఫ్లాగ్‌మార్చ్ చేపట్టినట్లు ఎస్‌ఐ కురుమయ్య తెలిపారు. మంగళవారం సాయంత్రం కొత్తపల్లి, జక్కన్నపల్లి గ్రామాల్లో కేంద్రసాయుధ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని అన్నివీధుల గుండా ప్రదర్శన నిర్వహించారు. అంతకుముందు మరికల్ సీఐ రాజేందర్‌రెడ్డితో కలిసి ఆయన సమస్యాత్మకమైన రాంపూర్, లంకాల్ గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించారు. ప్రజలకు ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన


మహిళలకు అవగాహన కల్పిస్తున్న షీ టీం ఎఎస్‌ఐ శ్రీదేవి

కోస్గి: మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న భద్రత, చట్టాలపై, షీ టీం పోలీసులు తదితర అంశాలపై ఎఎస్‌ఐ శ్రీదేవి మంగళవారం గుండుమాల్ మండల కేంద్రంలో మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. అమ్మాయిలపై ఎవరైన వేధింపులకు గురిచేసినా, ప్రేమ పేరుతో మోసం చేసినా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో మహిళలు, చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతో షీటీం పోలీసులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా 8712670398 నంబర్‌కు గానీ, 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో షీ టీం పోలీసులు బాలరాజు, సమీనా, వలంటీర్ ఇన్‌చార్జి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన


పోలింగ్‌స్టేషన్లను పరిశీలిస్తున్న అధికారులు

కోస్గి: పట్టణంలోని పోలింగ్ స్టేషన్లు 148, 149, 150 పోలింగ్ స్టేషన్లను పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గ సాధరణ పరిశీలకులు షేవంగ్గైబో భూటియా ఐఏఎస్, వ్యవ పరిశీలకులు వరుణ్‌రంగ స్వామి ఐఆర్‌ఎస్‌లు పరిశీలించారు. పోలింగ్ స్టేషన్లలో ఓటర్లు మంచి నీటి, ముత్రశాలలు, ఇతర మౌళిక వసతులను పరిశీలించారు. అలాగే నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార సరళిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రెవెన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మే డేను జయప్రదం చేయాలి: సీఐటీయూ

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: మే డేను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి కోరారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని సంఘం కార్యాలయంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం జిల్లావ్యాప్తంగా పతాకావిష్కరణలతో పాటు సభలు, సమావేశాలు, ర్యాలీలు విస్తృతంగా నిర్వహించారు. ముఖ్యంగా మే డే విశిష్టతను కార్మికలోకానికి వివరించాలన్నారు. పదేళ్ల నరేంద్రమోడీ పాలనలో కార్మిక చట్టాలను నిర్వీర్యం చేశారని సమ్మె హక్కులను కాలరాశారని ఆరోపించారు. ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు. జిల్లా కోశాధికారి చంద్రకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్, భవన నిర్మాణ వరద గాలన్న తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

దేవరకద్ర: లోక్‌సభ ఎన్నికల్లో అధికారులు తమ విధులను అప్రమత్తంగా నిర్వహించాలని దేవరకద్ర ఏఆర్‌ఓ ముకుందరెడ్డి కోరారు. మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో రూట్ ఆఫీసర్లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో తమ పరిధిలోని గ్రామాలను నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. కేటాయించిన గ్రామాల పరిస్థితిని అంచనా వేసి కావలసిన సిబ్బందిని నియమించాలని సూచించారు. మాడల్ పోలింగ్ స్టేషన్‌లను అందంగా ముస్తాబు చేయించాలని, అన్ని పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, వైద్యం, వికలాంగులకు వీల్ చైర్‌లు అందుబాటులో ఉంచాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.


కాంగ్రెస్‌తోనే అన్నివర్గాలకు మేలు


మాట్లాడుతున్న మాజీ శాసన మండలి సభ్యులు మోహన్ రెడ్డి

నారాయణపేట: మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ శాసన మండలి సభ్యులు బి.మోహన్‌రెడ్డి, మాజీ శాసనమండలి సభ్యులు పూల రవీందర్, పీఆర్‌టీయూ మాజీ రాష్ట అధ్యక్షుడు పేరివెంకట్‌రెడ్డి కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీవీఆర్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నివర్గాకు సమన్యాయం జరుగుతుందని, ఆగస్టు 15 వరకు రుణమాఫీ జరుగుతుందన్నారు. ప్రభు త్వం వచ్చిన వందరోజులలో సీఎం రేవంత్ బ్రహ్మాండమైన పరిపాలనతో ప్రజలు మరోసారి కాంగ్రెస్ వైపు మొగ్గుచూపుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యోగుల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు ఎల్. మనోహర్ ప్రసాద్‌గౌడ్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు వకీల్ సంతోష్‌కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ సలీం తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: పాలమూరు ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి గెలుపు ఖాయమని మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఖానాపూర్‌లో వంశీచంద్‌రెడ్డి తరపున ప్రచారం చేశారు. గ్రామంలో ఇంటింటా ప్రచారం చేసి హస్తం గుర్తుకు ఓటువేయాలని కోరారు. కార్యక్రమంలో కోళ్ల వెంకటేష్, ఆంజనేయులుగౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

మరికల్: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి గెలుపుకోసం మండలంలోని మంగళవారం పార్టీ నాయకులు ప్రచార ర్యాలీ నిర్వహించారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికీ తిరిగి ఓట్లు అడిగారు.వీరన్న, సూర్యమోహన్, వినితమ్మ, కృష్ణయ్య, రామకృష్ణ, హరీష్, చెన్నయ్య, ఆంజనేయులు, రామకృష్ణారెడ్డి, సత్యన్న పాల్గొన్నారు.


మరికల్‌లో..

లైబ్రరీ ఫౌండేషన్‌కు ‘తొలకరి మెరుపులు’

స్టేషన్ మహబూబ్‌నగర్: రాజా రామ్ మోహన్‌రాయ్ లైబ్రరీ ఫౌండేషన్‌కు పాలమూరుకు చెందిన కవయిత్రి, తెలుగు పండిట్ జి.శాంతారెడ్డి పుస్తకం ఎంపికైంది.